# 1. పటాల అధ్యయనం – విశ్లేషణ

1. చిత్రం మరియు పటం మధ్య తేడా ఏమిటి? –
   - → చిత్రం వలె పటం నిజమైన అంశాలను చూపించదు.
   - → ముఖ్యమని భావించే అంశాలను చూపించటానికి పటాలను ఉపయోగిస్తారు.
   - → పటం తయారు చేసేవాళ్లు ముఖ్యమనుకునే వాటిని చూపించే నమూనాగా పటాన్ని భావించవచ్చు.
2. ఒక ప్రాంతంలో ఎంత వర్షం పడుతుంది, ఎంత వేడిగా ఉంటుంది, అక్కడ ప్రజలు ఏ భాష మాట్లాడతారు వంటి వాటిని దేని ద్వారా చూపించవచ్చు? – పటాలు
3. ఇప్పటికీ అందుబాటులో ఉన్న అతి పురాతన పటాలు ఎన్ని సం॥ల నాటివి? – 4,000 సంవత్సరాలు
4. అందుబాటులో ఉన్న అతి పురాతన పటాలను ఎవరు తయారు చేశారు? – సుమేరియన్‌లు
5. ప్రాచీన కాలంలో మట్టిపలకలపై పటాలను తయారు చేసినవారు? – సుమేరియన్‌లు
6. పూర్వం సుమేరియా అని పిలువబడిన దేశం ఏది? – ఇరాక్
7. సుమేరియన్లు ప్రస్తుతం ఏ దేశానికి చెందినవారు? – ఇరాక్
8. సుమేరియన్‌లు దేనిపై పటాలను తయారు చేశారు? – మట్టి పలకలు
9. సుమేరియన్లు పటాలను ఎందుకు తయారు చేశారు? – దేవాలయాల భూముల వివరాలను చూపడానికి
10. బాబిలోనియన్లు ప్రస్తుతం ఏ దేశానికి చెందినవారు? – ఇరాక్
11. ప్రపంచం గుండ్రటి పళ్లెం మాదిరిగా ఉందని భావించినవారు? – బాబిలోనియన్లు
12. బాబిలోనియన్‌లు తాము చేసిన ప్రపంచపటంలో ఏ పట్టణాన్ని మధ్యలో చూపించారు? – బాబిలోన్
13. గ్రీకు భౌగోళిక శాస్త్రవేత్తలలో ముఖ్యుడు – అనాక్సిమాండర్
14. మిలిటెస్‌కు చెందిన భౌగోళిక శాస్త్రవేత్త – హెకేటియస్
15. మిలటెస్ అనేది ప్రస్తుతం ఏ దేశంలో ఉంది? – టర్కీ
16. గ్రీకులు తమ ప్రపంచ పటంలో ఏయే ఖండాలను చూపించారు? – యురప్, ఆఫ్రికా, ఆసియా
17. 2300 సంవత్సరాల క్రితం ప్రపంచాన్ని జయించాలని భారతదేశం వరకు వచ్చిన గ్రీకు రాజు – అలెగ్జాండర్
18. అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా ఖచ్చితమైన పటాలను తయారు చేయడానికి మొదటగా ప్రయత్నించినవారు – గ్రీకులు
19. ఒకే సమయంలో మిట్టమధ్యాహ్నమయ్యే ప్రదేశాలను కలుపుతూ ఉత్తరం నుండి దక్షిణానికి గీచిన రేఖలను ఏమంటారు? – మెరిడియన్‌లు లేదా రేఖాంశాలు
20. మధ్యాహ్నసమయంలో సమయంలో సమాన పొడవు గల నీడలు ఉన్న ప్రదేశాలను కలుపుతూ గీచిన రేఖలను ఏమంటారు? – అక్షాంశాలు
21. అక్షాంశాలు, రేఖాంశాలు పరస్పరం ఖండించుకునే ప్రదేశాన్ని ఏమంటారు? – గ్రిడ్
22. పటాలను తయారు చేయడానికి దోహదపడ్డవారు? – నావికులు, వ్యాపారస్తులు
23. టాలమీ ఏ దేశానికి చెందిన భౌగోళిక శాస్త్రవేత్త? –
24. అక్షాంశాలు, రేఖాంశాలు ఉపయోగించి సవివరమైన పటాలను తయారుచేసిన భౌగోళిక శాస్త్రవేత్త – టాలమీ
25. పటాలను తయారు చేసిన అరబ్బు ప్రముఖుడు – అల్ ఇద్రిసి
26. 1154లో తన రాజు కోసం ప్రపంచ పటం తయారుచేసిన అరబ్బు ప్రముఖుడు – అల్ ఇద్రిసి
27. అల్ఇద్రిసి తాను తయారుచేసిన ప్రపంచపటంలో దిక్కులను ఎలా చూపించాడు? – దక్షిణాన్ని పటం పైభాగంలో, ఉత్తరాన్ని పటం కింది భాగంలో
28. అల్ ఇద్రిసి తాను తయారుచేసిన ప్రపంచపటంలో మధ్యలో దేనిని చూపాడు? – అరేబియా
29. 1889లో చైనా చక్రవర్తి కోసం పట్టు గుడ్డమీద ప్రపంచ పటాన్ని ఎవరు తయారుచేశాడు? – డామింగ్ హన్ యితు
30. టాలమీ పుస్తకాలు లభించక ముందు యూరప్‌లో పటాలు తయారు చేసేవాళ్లు దేనితో ప్రభావితులయ్యారు? – బైబిల్‌లోని భావనలతో
31. బైబిల్ ప్రకారం తయారు చేసిన ప్రపంచ పటంలో ఏయే ఖండాలను చూపించారు? – ఆసియా, యూరప్, ఆఫ్రికా
32. బైబిల్ ప్రకారం తయారుచేసిన ప్రపంచ పటంలో ఏ ఖండాన్ని పెద్దదిగా చూపించారు? – ఆసియా
33. బైబిల్ ప్రకారం తయారుచేసిన ప్రపంచపటంలో ఆసియా ఖండాన్ని పెద్దదిగా చూపడానికి కారణం –ఏసుక్రీస్తు జన్మస్థలమైన జెరూసలేం ఆసియా ఖండంలో ఉండుట
34. యూరోపియన్‌లు భారతదేశానికి సముద్రమార్గాన్ని అన్వేషించడానికి ముఖ్య కారణం – అరబ్బులు మధ్యధరా సముద్రం

M.V.Reddy-8978500780

మీదుగా భారతదేశానికి గల మార్గాన్ని మూసివేయడం

35. భారతదేశానికి సముద్రమార్గాన్ని కనుక్కోవాలని ప్రయాణం మొదలుపెట్టి అమెరికాను కనుగొన్నవారు – కొలంబస్
36. ఆఫ్రికాను చుట్టిముట్టి భారతదేశానికి సముద్రమార్గాన్ని కనుగొన్న పోర్చుగీసు నావికుడు ఎవరు? – వాస్కోడాగామా
37. 16వ శతాబ్దములో ప్రముఖ వ్యాపారశక్తిగా ఎదిగిన దేశం ఏది? – హాలెండ్
38. డచ్ అని పిలువబడే దేశం ఏది? – హాలెండ్
39. డచ్ దేశ పటాల తయారీదారుల పితామహుడు – గెరార్డస్ మెర్కేటర్
40. పటాల తయారు చేయు విధానంలో ప్రక్షేపణం విధానాన్ని ప్రవేశపెట్టిన డచ్ దేశీయుడు – గెరార్డస్ మెర్కేటర్
41. ఖండాల పరిమాణం, దూరాలలో వక్రీకరణలు ఉన్నా వాటి ఆకారం, దిశలను సరిగా చూపించే విధానాన్ని ఏమంటారు? – ప్రక్షేపణం అంటారు.
42. భారతదేశంలో పటాలను తయారుచేయడానికి ఏర్పాటు చేయబడిన శాఖ – సర్వేక్షణ శాఖ
43. భారత సర్వేక్షణ శాఖకు మొదటి సర్వేయర్ జనరల్‌గా ఎవరిని నియమించారు? – జేమ్స్ రెన్నెల్
44. సర్వే ఆధారంగా భారతదేశ పటాలను మొదటగా తయారు చేసినవారు? – జేమ్స్ రెన్నెల్
45. 1802లో భారతదేశంలోని వివిధ ప్రదేశాల ఎత్తులను కొలవడానికి భౌగోళికసర్వేక్షణను ఎవరు ప్రారంభించారు?– విలియం లాంబ్టన్
46. విలియం లాంబ్టన్ తన సర్వేని ఎక్కడ నుండి ప్రారంభించాడు? – చెన్నై
47. విలియం లాంబ్టన్ తన సర్వేని చెన్నై నుండే ఎందుకు ప్రారంభించాడు? – అన్ని ఎత్తులను సముద్రమట్టం నుండి కొలవడం
48. దక్షిణాన చెన్నై దగ్గర మొదలుపెట్టి ఉత్తరాన హిమాలయాల వరకు వివిధ ప్రదేశాల ఎత్తులను నిర్ధారించిన వ్యక్తి – విలయం లాబ్టన్
49. 1802లో చెన్నై నుండి విలియం లాంబ్టన్ ప్రారంభించిన సర్వేని ఎవరు పూర్తి చేశారు? – సర్ జార్జ్ ఎవరెస్ట్
50. ప్రపంచంలో ఎత్తైన పర్వత శిఖరం ఏది? – ఎవరెస్ట్
51. వివిధ ప్రదేశాల ఎత్తులను ఎక్కడ నుండి కొలుస్తారు? – సముద్ర మట్టం
52. నేటి కాలంలో పటాలను దేని ఆధారంగా తయారు చేస్తున్నారు? – ఉపగ్రహ ఛాయాచిత్రాలు
53. నేటి కాలంలో పటాలను ఏయే అవసరాలకు ఉపయోగిస్తున్నారు? – దేశ అభివృద్ధికి, ప్రణాళికలు తయారు చేయడానికి
54. ఒక విషయం/అంశంపైనే కేంద్రీకరిస్తూ తయారుచేసే పటాలను ఏమంటారు? – విషయనిర్ధేశిత పటాలు / థిమాటిక్‌పటాలు
55. కొండలు, నదులు, పీఠభూములు వంటి విషయాలను చూపే పటాలు – భౌతిక పటాలు
56. ప్రజలు భూమిని ఉపయోగించుకుంటున్న విధానాన్ని తెలియజేసే పటాలు – భూ వినియోగ పటాలు
57. పటాలలో భూవినియోగాన్ని చూపడానికి వాడే రంగులు

| భూ వినియోగం | ఉపయోగించే రంగు |
|---|---|
| అడవి | ముదురు ఆకుపచ్చ |
| గడ్డి భూములు | లేత ఆకుపచ్చ |
| వ్యవసాయానికి అనువైన భూములు | గోధుమ / మట్టి రంగు |
| పంటలు సాగవుతున్న ప్రాంతం | పసుపు పచ్చ రంగు |
| పర్వతాలు | ముదురు ఊదా |
| గుట్టలు | లేత ఊదా |
| పీఠభూములు, చిత్తడి భూములు | పసుపు పచ్చ |
| బంజరు భూములు | లేత ఎరుపు |
| చెరువులు, నదులు, కాలవలు, బావులు వంటివి | లేత నీలం |
| సముద్రాలు, మహాసముద్రాలు | ముదురు నీలం |
| ఖనిజాలు లభ్యమయ్యే ప్రదేశాలు | తెలుపు |
| సరిహద్దులు | నలుపు |

58. జనసాంద్రతను ఎలా లెక్కించవచ్చు? – ఒక ప్రదేశం వైశాల్యాన్ని ఆ ప్రాంత జనాభాతో లెక్కించాలి
59. ప్రతి చదరపు కిలోమీటరుకి నివసించే జనాభాను ఏమంటారు? – జనసాంద్రత
60. 2011లో అతి ఎక్కువ జనసాంద్రత గల రాష్ట్రం ఏది? – బీహార్ (1102)
61. 2011లో అతి తక్కువ జనసాంద్రత గల రాష్ట్రం ఏది? – అరుణాచల్ ప్రదేశ్

M.V.Reddy - 8978500780

62. పటాలలో సాంప్రదాయంగా వాడే సంకేతాలు – పాఠ్యపుస్తకంలోని పేజీ 11 ను చూడండి.
63. పటాలలో ఎత్తుపల్లాలను చూపించడానికి ఉపయోగించే రేఖలు – కాంటూరు రేఖలు
64. సముద్ర మట్టం నుండి ఒకే ఎత్తులో ఉన్న ప్రదేశాలన్నిటినీ కలిపే రేఖలను ఏమని పిలుస్తారు? – కాంటూరు రేఖలు
65. కాంటూరు రేఖలను ఐసోలైన్స్ అని కూడ అంటారు.
66. కాంటూరు రేఖలు దూరం దూరంగా ఉంటే – వాలు తక్కువగా ఉందని అర్థం
67. కాంటూరు రేఖలు బాగా దగ్గరగా ఉంటే – తీవ్రమైన వాలు ఉందని అర్థం.
68. కాంటూరు రేఖలు సమ దూరంలో ఉండే– వాలు ఒక రకంగా ఉందని అర్థం.
69. అట్లాస్ అంటే – పటాల సంకలనం
70. ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తరాన గల రాష్ట్రాలు ఏవి? – ఛత్తీస్‌ఘర్, ఒడిశా
71. ఆంధ్రప్రదేశ్‌కు పశ్చిమోత్తరాన గల రాష్ట్రం ఏది? – తెలంగాణ
72. ఆంధ్రప్రదేశ్‌కు దక్షిణాన, పశ్చిమాన విస్తరించి ఉన్న రాష్ట్రం ఏది? – కర్ణాటక
73. ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన నదులు ఏవి? – వంశధార, గోదావరి, కృష్ణానది, పెన్నానది
74. శ్రీకాకుళం జిల్లాలోని ముఖ్యమైన నది ఏది? – వంశధార
75. యానాం ఏ కేంద్రపాలిత ప్రాంతానికి చెందినది? – పాండిచ్చేరి
76. ఆంధ్రప్రదేశ్‌లోని సీలేరు ఏ నదికి ఉపనది? – గోదావరి
77. రాజమండ్రి ఏ నది ఒడ్డున ఉంది? – గోదావరి
78. విజయవాడ ఏ నది ఒడ్డున ఉంది? – కృష్ణానది
79. నాగార్జున సాగర్‌ను ఏ నదిపై నిర్మించారు? – కృష్ణానది
80. కొల్లేరు సరస్సు ఏ జిల్లాలో ఉంది? – కృష్ణా జిల్లా
81. పులికాట్ సరస్సు ఏ జిల్లాలో ఉంది? – నెల్లూరు
82. కృష్ణా నది ఉపనదులలో ముఖ్యమైనది ఏది? – తుంగభద్ర
83. పెన్నానది యొక్క ఉపనదులు ఏవి? – చిత్రావతి నది, కుందేరు నది, పాపాగ్ని నది
84. సాంవత్సరిక సగటు వర్షపాతం 100 సెం.మీ.కంటే ఎక్కువగా ఉండే – అధిక వర్షపాతం
85. సాంవత్సరిక సగటు వర్షపాతం 70 నుండి 100 సెం.మీ. మధ్య ఉంటే – సాధారణ వర్షపాతం
86. సాంవత్సరిక సగటు వర్షపాతం 70 సెం.మీ.కంటే తక్కువగా ఉంటే – తక్కువ వర్షపాతం
87. ఆంధ్రప్రదేశ్‌లోని మృత్తికల్లో ఎక్కువ భాగం ఏవి? – ఎర్ర మృత్తికలు
88. ఆంధ్రప్రదేశ్‌లో ఎర్ర మృత్తికల తర్వాత ఏ మృత్తికలు ఎక్కువ? – నల్ల రేగడి మృత్తికలు

## 2. సూర్యుడు – శక్తి వనరు

1. సంవత్సరం పొడవుగా వేడిగా ఉండే ప్రాంతాలు – భూమధ్య రేఖా ప్రాంతాలు
2. సంవత్సరం పొడవునా బాగా చలిగా ఉండే ప్రాంతాలు – ధృవ ప్రాంతాలు
3. రెండు ప్రదేశాల మధ్య గల ఉష్ణోగ్రతలలోని తేడాల వల్ల – గాలులు, వానలు ప్రభావితమౌతాయి.
4. భూగోళంపై శక్తికి మూల వనరు – సూర్యుడు
5. బాగా చలిగా ఉండే ప్రాంతాల్లో మొక్కలను పెంచడానికి కల్పించిన కృత్రిమ వాతావరణం – హరిత గృహాలు
6. సూర్యుని నుండి శక్తి ఏయే రూపాలలో విడుదల అవుతుంది? – కాంతి, వేడిమి
7. సూర్యుని నుండి నిరంతరాయంగా వెలువడే శక్తిని ఏమని పిలుస్తారు? – సౌర వికిరణం
8. ఏదైనా ఒక వస్తువు శక్తిని వెలువరించటాన్ని వికిరణం అంటారు.
9. సంవత్సరం పొడవునా, అలాగే ప్రతి సంవత్సరమూ సూర్యుడి నుంచి వెలువడే శక్తి దాదాపు ఒకే మోతాదులో ఉంటుంది.
10. భూమి ఉపరితలానికి చేరుకునే సౌర వికిరణాన్ని ఏమని పిలుస్తారు? – సౌరపుటం (ఇన్సోలేషన్)
11. సౌరపుటం (ఇన్సోలేషన్) ను ప్రభావితం చేసే కారకాలు ఏవి? – అక్షాంశం, ఎత్తు, పగటి కాలం
12. భూమిపైకి చేరిన సౌరశక్తిలో ఎంత తిరిగి వాతావరణంలోకి పరావర్తనం చెందుతుంది? – 1/3 వంతు
13. సూర్యుని నుండి వెలువడే ప్రమాదకరమైన కిరణాలు ఏవి? – అతినీలలోహిత కిరణాలు
14. సూర్యకిరణాల వల్ల భూ ఉపరితలమంతా ఒకే రకంగా వేడెక్కదు. కారణం? – భూమి ఉపరితలం ఒంపుగా ఉండటం
15. ధృవాల దగ్గర కంటే భూమధ్యరేఖ వద్ద వేడిగా ఉండటానికి కారణం – భూమి ఉపరితలం ఒంపును కలిగి ఉండటం
16. సూర్యుని కిరణాలు భూమధ్యరేఖ వద్ద లంబంగానూ, ధృవాలవైపు వెళుతున్న కొద్దీ ఏటవాలుగా పడతాయి.

N. Reddy: 8978500780

17. సూర్య కిరణాలు భూ ఉపరితలాన్ని తాకే కోణాన్ని పతనకోణం (యాంగిల్ ఆఫ్ ఇన్సిడెన్స్) అంటారు.
18. భూమధ్యరేఖ వద్ద అంటే 0 డిగ్రీల వద్ద 100 యూనిట్ల సూర్యపుటం చేరినట్లయితే 45 డిగ్రీల వద్ద ఎన్ని యూనిట్లు?- 75
19. భూమధ్యరేఖ వద్ద అంటే 0 డిగ్రీలవద్ద 100 యూనిట్లు సూర్యపుటం చేరినట్లయితే 66½ డిగ్రీల వద్ద ఎన్ని యూనిట్లు?-50
20. భూమధ్యరేఖ వద్ద అంటే 0 డిగ్రీల వద్ద 100 యూనిట్లు సూర్యపుటం చేరినట్లయితే 90 డిగ్రీల వద్ద ఎన్ని యూనిట్లు?- 40
21. మొత్తం సూర్యపుటంలో వాతావరణం ద్వారా పరావర్తనమయ్యే శాతం - 6%
22. మొత్తం సూర్యపుటంలో మేఘాల ద్వారా పరావర్తనమయ్యే శాతం - 20%
23. మొత్తం సూర్యపుటంలో భూ ఉపరితలంద్వారా పరావర్తనమయ్యే శాతం - 4%
24. మొత్తం సూర్యపుటంలో సముద్రాలు, భూమి గ్రహించే శాతం? - 51%
25. భూ వికిరణం ద్వారా మేఘాలు గ్రహించే శాతం - 6%
26. భూ వికిరణం ద్వారా వాతావరణం గ్రహించే శాతం - 16%
27. సూర్యకిరణాలు ఎక్కడ ఎక్కువ ఏటవాలుగా పడతాయి - జపాన్‌లోనా, ఉత్తర ధృవం వద్దా? - ఉత్తర ధృవం వద్ద
28. సూర్యకిరణాల సాంద్రత ఎక్కడ ఎక్కువగా ఉంటుంది - ఆంధ్రప్రదేశ్‌లోనా, రాజస్థాన్‌లోనా? - రాజస్థాన్
29. భూమి గుండ్రంగా కాకుండా బల్లపరుపుగా ఉంటే, జపాన్‌లో ఎక్కువ వేడి ఉంటుందా?, భూమధ్యరేఖా ప్రాంతంలో ఎక్కువ ఉంటుందా? రెండింటిలో సమానమా? - రెండూ సమానంగా వేడెక్కుతాయి
30. భూమధ్యరేఖా ప్రాంతం వద్ద సూర్యకిరణాలు ఎక్కువ సాంద్రత/తీవ్రతలో పడినా అక్కడ కంటే దానికి ఉత్తర, దక్షిణ ప్రాంతంలో వేడిగా ఉంటుంది.
31. భూమధ్యరేఖా ప్రాంతం వద్ద సూర్య కిరణాలు ఎక్కువ సాంద్రత/తీవ్రతలో పడినా అక్కడ వేడి తక్కువగా ఉంటుంది. దీనికి గల కారణం ఏమి? - అక్కడ మధ్యాహ్నం నుంచి మబ్బుగా ఉండి నేలమీదకి తక్కువ సూర్యకిరణాలు పడటం
32. సూర్య కిరణాలు భూమిమీద పడే పతనకోణం ఏ నెలల్లో పెరుగుతుంది? - నవంబర్, డిశెంబర్
33. సూర్య కిరణాలు భూమిమీద పడే పతనకోణం ఏ నెలల్లో తగ్గుతుంది? - మే, జూన్
34. భూమి, సముద్రం వేడెక్కడంలో గల తేడా - భూమి త్వరగా వేడెక్కి, త్వరగా చల్లబడుతుంది. సముద్రాలు నిదానంగా వేడెక్కి నిదానంగా చల్లబడతాయి.
35. మన చుట్టూ ఉన్న వాతావరణం లేదా గాలి సూర్యకిరణాలవల్ల నేరుగా వేడెక్కదు.
36. వాతావరణం భూమి వికిరణం వల్ల వేడెక్కుతుంది.
37. భూమికి దగ్గర ఎక్కువ వేడిగా ఉండి వాతావరణంలో పైకి వెళుతున్న కొద్దీ చల్లగా ఉండటానికి కారణమేమి? - సూర్య కిరణాలు ముందుగా భూమిని వేడెక్కించి, తర్వాత వాతావరణాన్ని వేడెక్కించడం
38. భూ వికిరణం లేకపోతే భూమి మీద వేడిమి రోజురోజుకూ పెరిగిపోతుంది. అదే విధంగా భూమిపై వికిరణం ఉంటే భూమి రాను రాను చల్లగా మారిపోతుంది.
39. వాలుగా ఉన్న భూమి కంటే చదునుగా ఉన్న భూమి ఎక్కువ వేడెక్కుతుంది.
40. భూవికిరణానికి ఆటంకం కలిగించే వాయువులను ఏమంటారు? - గ్రీన్‌హౌస్ వాయువులు
41. భూ వికిరణానికి అడ్డు తగిలే వాయువు ఏది? - బొగ్గు పులుసు వాయువు లేదా కార్బన్‌డైఆక్సైడ్
42. వాతావరణంలో బొగ్గుపులుసు వాయువు పెరగడానికి కారణాలు - 1.డీజిల్, పెట్రోల్‌ను ఎక్కువగా వినియోగించడం, 2.అడవులను ఎక్కువగా నరికివేయడం
43. భూగోళం వేడెక్కడానికి కారణం - భూవికిరణం తగ్గిడంవల్ల ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరగడం
44. వాతావరణంలోని ఉష్ణోగ్రతను కొలిచే పరికరం - థర్మామీటరు లేదా ఉష్ణమాపకం
45. మరుగుతున్న నీటి ఉష్ణోగ్రత ఎంత ఉంటుంది? - 100° C
46. ఏ ఉష్ణోగ్రత వద్ద నీరు గడ్డ కడుతుంది? - 0°
47. భూమిపై ఇంతవరకు నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత ఎంత? - 57.8° C
48. 1992 జులైలో అత్యధిక ఉష్ణోగ్రత ఎక్కడ నమోదైంది? - లిబియాలోని అజీజియాలో
49. లిబియా ఏ ఖండంలోని దేశం? - ఆఫ్రికా
50. భూమిపై ఇంతవరకు నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత ఎంత? - 89.2° C
51. భూమిపై అత్యల్ప ఉష్ణోగ్రత ఎక్కడ నమోదైంది? - అంటార్కిటికాలోని వోస్టాక్ కేంద్రంలో
52. సున్నా కంటే తక్కువ ఉష్ణోగ్రతలలో అత్యల్పమైనది ఎంత? -273.16° C
53. -5° C, 5°C ల వరకు ఎన్ని డిగ్రీల తేడా ఉంది? - 10 డిగ్రీలు

M.V. Reddy - 8978500780

54. మనిషి శరీర ఉష్ణోగ్రత సాధారణంగా ఎంత? - 37° C
55. ఉష్ణోగ్రత - 5°C ఉంటే మనిషి సాధారణ ఉష్ణోగ్రత కంటే ఎంత తక్కువ ఉన్నట్టు? - 42°C
56. సముద్ర తీర ప్రాంతాలలో సాధారణంగా సంవత్సరమంతా శీతోష్ణస్థితులు ఒకే రకంగా ఉంటాయి.
57. సంవత్సరమంతా విశాఖపట్టణం ఉష్ణోగ్రతలలో తేడా అంత ఎక్కువగా ఎందుకు లేదు? - అది సముద్రతీరంలో ఉండటం
58. సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి ఉండే ప్రాంతాలకు ఉదాహరణ - మద్రాస్, విశాఖపట్నం
59. సముద్రానికి దూరంగా ఉండే ప్రాంతాల శీతోష్ణస్థితిని ఏమని పిలుస్తారు? - ఖండాంతర శీతోష్ణస్థితి
60. సిమ్లాలో వేసవిలో కూడ అతి తక్కువ ఉష్ణోగ్రతలు ఉండటానికి కారణం ఏమి? - అది సముద్రమట్టానికి 2200 మీ. ఎత్తులో ఉండుట
61. సాధారణంగా సముద్రమట్టం నుంచి ప్రతి 1000 మీటర్ల పైకి వెళితే ఉష్ణోగ్రతలు ఎంత మేర తగ్గుతాయి? - 6° C
62. ఉష్ణోగ్రతా విలోమనం ఏ కాలంలో ఉంటుంది? - పగటి సమయం తక్కువగా, రాత్రి సమయం ఎక్కువగా ఉండే శీతాకాలంలో
63. ఢిల్లీకంటే సిమ్లా ఎన్ని మీటర్ల ఎత్తులో ఉంటుంది? - 2000 మీటర్లు
64. ఒక ప్రదేశం సముద్రానికి దగ్గరగా ఉంటే, భూమధ్యరేఖ నుంచి ఎంత దూరంలో ఉంది అన్న దానితో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ చల్లగా ఉంటుంది.
65. హైదరాబాద్, ఆగ్రా, మధురై, నాగపూర్, విశాఖపట్నం, కోహిమా
    → పై పట్టణాలలో అన్నిటికంటే ముందుగా సూర్యోదయమయ్యే పట్టణం ఏది? - కోహిమా
    → పై పట్టణాలలో ఏ పట్టణంలో అన్నిటికంటే చివరగా సూర్యాస్తమయం అవుతుంది? - మధురై

## 3. భూచలనాలు- ఋతువులు

1. అర్ధరాత్రి సూర్యుడు ఉదయించు దేశం అని దేనిని పిలుస్తారు? - నార్వే, స్వీడన్
2. భూమధ్య రేఖకు మొత్తం ఉత్తరాన ఉన్న ఖండాలు ఏవి? - ఉత్తర అమెరికా, యూరప్
3. భూమధ్యరేఖకు మొత్తం దక్షిణాన ఉన్న ఖండాలు ఏవి? - ఆస్ట్రేలియా, అంటార్కిటికా
4. భూమధ్య రేఖకు ఉత్తరాన, దక్షిణాన ఉన్న ఖండం ఏది? - దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియా
5. మనకు వేసవి ఉన్నప్పుడు, భూమధ్యరేఖకు దక్షిణాన ఉన్న దేశాలలో ఏ కాలం ఉంటుంది? - చలికాలం
6. ఉత్తర, దక్షిణార్థ గోళాలలో కాలాలు వ్యతిరేకంగా ఉండటానికి కారణాలు -
   → భూమి బంతిలాగా గోళాకారంలో ఉండుట, దాని ఉపరితలం ఒంపు తిరిగి ఉండటం
   → భూమి తన చుట్టూ తాను తిరగడం (భూభ్రమణం)
   → భూమి సూర్యుని చుట్టూ తిరగడం (భూపరిభ్రమణం)
7. భూమి తన అక్షంపై తిరగడాన్ని ఏమంటారు? - భూ భ్రమణం
8. సంవత్సర కాలంలో భూమి సూర్యుని చుట్టూ తిరగడాన్ని ఏమంటారు? - భూ పరిభ్రమణం
9. ధృవాలతో పోలిస్తే సూర్యకిరణాలవల్ల బాగా వేడెక్కే దేశాలు ఏవి? - భూమధ్యరేఖా ప్రాంతాలు
10. భూమి తన చుట్టూ తాను గిరగిరా తిరుగుతోంది. అది అలా దేనిమీద తిరుగుతోంది? - అక్షం
11. ఉత్తర, దక్షిణ ధృవాలను కలిపే ఊహాజనిత రేఖను ఏమని పిలుస్తారు? - అక్షం
12. భూమి మీద అన్ని ప్రాంతాలు అక్షం గుండా రోజుకు ఒకసారి ప్రయాణిస్తాయి.
13. భూమి తన చుట్టూ తాను ఒకసారి తిరగడానికి (భూభ్రమణం) పట్టే కాలం ఎంత? -24 గంటలు
14. భూమి తన చుట్టూ తాను తిరిగే దిశ / భూభ్రమణ దిశ - పడమర నుంచి తూర్పుకు
15. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు తూర్పున ఉదయించి, పశ్చిమాన అస్తమిస్తున్నాయనుకోవడం భ్రమ మాత్రమే.
16. భూభ్రమణం వల్ల కలిగే ముఖ్యమైన ఫలితం - పగలు, రాత్రి ఏర్పడటం
17. సూర్యుడు ఎల్లవేళలా భూమిలో సగభాగాన్ని ప్రకాశవంతం చేస్తుంటాడు. సూర్యుడు ప్రకాశవంతం చేసే గోళాకార అంచును ప్రకాశ వృత్తం అంటారు.
18. భూమి తన అక్షం మీద తన చుట్టూ తాను తిరగకపోతే ఏమౌతుంది? - సూర్యునికి ఎదురుగా ఉన్న సగభాగానికే కాంతి, వేడిమి ఉండి, మిగలిన భాగం చీకటితో చలిగా ఉండిపోతుంది.
19. సూర్యుని చుట్టూ భూమి తిరగడాన్ని ఏమంటారు? - భూ పరిభ్రమణం
20. భూ పరిభ్రమణానికి ఎంత కాలం పడుతుంది? - 365 రోజుల 5.56 గంటలు

MVReddy-9878507860

21. భూమిమీద వేసవికాలం, చలికాలం, శరత్కాలం, వసంతకాలం అని ఋతువులు ఏర్పడటానికి కారణం – భూ పరిభ్రమణం
22. సూర్యుని చుట్టూ భూమి తిరిగే కక్ష్యాతలాన్ని లేదా దారిని ఏమంటారు? – కక్ష్య
23. భూమి అక్షంపై ఉండే కోణం ఎంత? – 66.5 డిగ్రీలు
24. భూమి అక్షం ఎన్ని డిగ్రీల మేర వంగి ఉంటుంది? – 23.5 డిగ్రీలు
25. కర్కటరేఖ మీద సూర్యకిరణాలు నిటారుగా పడే రోజు – జూన్ 21
26. మకరరేఖ మీద సూర్యకిరణాలు నిటారుగా పడే రోజు – డిశెంబర్ 22
27. భూమధ్యరేఖ మీద సూర్యకిరణాలు నిటారుగా పడే రోజు – మార్చి 21, సెప్టెంబర్ 23
28. విషవత్తులు అంటే – ప్రపంచ వ్యాప్తంగా పగలు, రాత్రి సమానంగా ఉండే రోజులు
29. ప్రపంచ వ్యాప్తంగా పగలు, రాత్రి సమానంగా ఉండే రోజులు ఏవి? – మార్చి 21, సెప్టెంబర్ 23
30. కర్కట, మకర రేఖల మధ్య ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు? – ఉష్ణమండలం
31. భూమిపై చాలా ఎక్కువ వేడిని పొందే ప్రాంతం – ఉష్ణమండలం
32. ఉష్ణమండలం నుంచి ఉత్తరానికి లేదా దక్షిణానికి ప్రయాణిస్తే వేసవిలో వేడిగా ఉండి, శీతాకాలంలో చాలా చలిగా ఉండే ప్రాంతం ఉంటుంది. దీనిని ఏమని పిలుస్తారు? – సమశీతోష్ణమండలం అంటారు.
33. ఆరు నెలల పాటు పగలు, ఆరు నెలలపాటు చీకటి ఉండే ప్రాంతం – ధృవ ప్రాంతం
34. ధృవ ప్రాంతాల్లో సూర్యుడు ఆకాశంలో పైకి ఎక్కడు. సూర్యోదయమయ్యే ప్రదేశానికి కొంచెం ఎత్తులోనే ఉంటుంది. దీనిని ఏమని పిలుస్తారు? – క్షితిజ రేఖ లేదా దిగ్మండలం
35. సంవత్సరమంతా పూర్తిగా గడ్డ కట్టుకుని ఉండే సముద్రం ఏది? – ఆర్కిటిక్ సముద్రం
**36.** ధృవ ప్రాంతంలో చెట్లు అస్సలు పెరగవు. నాచువంటి మొక్కలు, కొన్ని రకాల పూజజాతి మొక్కలు మాత్రమే పెరుగుతాయి.

## 4. ధృవ ప్రాంతాలు

1. ఉత్తర ధృవ ప్రాంతానికి మరో పేరు – ఆర్కిటిక్ వృత్తం
2. ఆర్కిటిక్ వృత్తంలో ఏయే ఖండాల భాగాలు ఉన్నాయి? –
3. ధృవ ప్రాంతంలోని ఖండాల ఉత్తర భాగాలను టండ్రా ప్రాంతం అంటారు.
4. టండ్రా ప్రాంతానికి సంబంధించిన వివరాలు –
   → టండ్రా ప్రాంతంలో తీవ్రమైన చలి ఉంటుంది.
   → టండ్రా ప్రాంతంలో నవంబర్, డిశెంబర్, జనవరి నెలల్లో సూర్యుడు అసలు ఉదయించడు.
   → నవంబర్, డిశెంబర్, జనవరి నెలలను టండ్రా ప్రాంతపు చలికాలంగా పిలుస్తారు.
   → టండ్రా ప్రాంతంలో ఫిబ్రవరి–మార్చి నెలల్లో సూర్యుడు ప్రకాశించడం మొదలుపెడతాడు.
   → టండ్రా ప్రాంతంలో మే నుండి జూలై వరకు మూడు నెలల పాటు సూర్యడు అసలు అస్తమించడు.
   → మే, జూన్, జూలై నెలలను టండ్రా ప్రాంతపు వేసవికాలంగా పిలుస్తారు.
5. టండ్రా ప్రాంతంలో చలికాలం –
   → టండ్రా ప్రాంతంలో చలికాలం అంటే నవంబర్, డిశెంబర్, జనవరి నెలలు
   → నదులు, చెరువులు, సముద్రాలలోని నీరు గడ్డ కడతాయి.
   → తీవ్రమైన చలి, చీకటి, నీళ్లు గడ్డకట్టడం వంటి కారణాలవల్ల మొక్కలన్నీ చనిపోతాయి. ఈ ప్రాంతమంతా నిర్మానుష్య ంగా మారిపోతుంది.
   → పక్షులు, జంతువులు కూడా ఈ ప్రాంతాన్ని వదిలిపెట్టి వేరే ప్రాంతాలకు వలస వెళతాయి.
6. టండ్రా ప్రాంతంలో వేసవి కాలం –
   → టండ్రా ప్రాంతంలో వేసవి అంటే – మే, జూన్, జూలై నెలలు
   → శీతాకాలంలో గడ్డ కట్టిన మంచు కరిగి నదులు ప్రవహిస్తాయి.
   → పెద్ద పెద్ద మంచుగడ్డలు నీటిలో తేలుతూ సముద్రంలోకి ప్రవేశిస్తాయి. వీటిని ఐస్‌బర్గ్స్ అంటారు.
   → రంగురంగుల మొక్కలు, నాచు, గడ్డి, పొదలు పెరుగుతాయి.
   → వలసపోయిన పక్షులు, జంతువులు తిరిగి వస్తాయి.
7. టండ్రా ప్రాంతంలో భూమి, ఆకాశం కలిసినట్టుగా అనిపించే ప్రదేశాన్ని క్షితిజం లేదా దిగ్మండలం అంటారు.
8. టండ్రా ప్రాంతంలో సంవత్సరం పొడవునా భూమిపై రాయిలాగా గడ్డకట్టుకుని ఉండే మంచును ఏమంటారు? – ఫర్మాఫ్రాస్ట్

M.V.Reddy - 8978500780

9. టండ్రా ప్రాంతం విశాలమైన చెట్లులేని మైదానాలతో, గడ్డకట్టిన సముద్రాలతో, బీడు, రాళ్లమయమైన దీవులతో ఉంటుంది.
10. టండ్రా ప్రాంతంలో నివసించే ప్రజలు – ఎస్కిమోలు
11. ఎస్కిమోల నివాస ప్రాంతాలు ఏవి? – గ్రీన్‌లాండ్, కనడా, అలస్కా, సైబీరియా
12. ఎస్కిమో అన్న పదానికి ఎక్కువ మంది అంగీకరించే అర్థం – మంచు బూట్ల వ్యక్తి
13. ఎస్కిమోలలోని ప్రధాన బృందాలు ఏవి? – ఇన్యుయిట్, యూపిక్
14. ఎస్కిమోల భాషలో ఇన్యుయిట్ అంటే – స్థానిక ప్రజలు లేదా మూలవాసులు అని అర్థం
15. సైబీరియా అనేది ప్రస్తుతం ఏ దేశంలోని ప్రాంతం? – రష్యా
16. ఎస్కిమోల భాషకు ఇటీవలి కాలం వరకు లిపి ఏర్పడలేదు.
17. ఎస్కిమోలు మాట్లాడే ప్రధాన భాషలు – అల్యుయిట్, యుపిక్, ఇన్యుపిక్
18. అలస్కా నుండి గ్రీన్‌లాండ్ వరకు గల ఎస్కిమోలు మాట్లాడే భాష – ఇన్యుపిక్
19. 5000 సంవత్సరాల క్రితం ఆసియా నుంచి ఎస్కిమోలు ఎక్కడకు ప్రవేశించారు? – ఉత్తర అమెరికా
20. ప్రస్తుతం ఎస్కిమోల జనాభా అధికంగా ఉన్న ప్రాంతం ఏది? – గ్రీన్‌లాండ్
21. ఎస్కిమోలు చాలా చిన్న బృందాలలో నివసిస్తారు. సాధారణంగా ఒక బృందంలో 25 నుండి 45 మంది ఉంటారు.
22. ఎస్కిమోలు ఒక చోటు నుండి మరో చోటుకి వెళుతూ సంచార జీవనం గడుపుతుంటారు.
23. ఎస్కిమోలు వేటాడే సముద్రపు జంతువు ఏది? – సీల్
24. ఎస్కిమోలు వేటాడే దుప్పిలాంటి జంతువు ఏది? – కారిబో
25. ఎస్కిమోలు సంచార జీవనంలో 1100 కిలోమీటర్లు తిరుగుతారు.
26. ఎస్కిమోలు రవాణాకు వాడే కుక్కలు లాగే బళ్లను స్లెడ్జ్ అంటారు.
27. ఎస్కిమోలు ఉపయోగించే పడవలను ఏమని పిలుస్తారు? – ఉమియాక్స్
28. ఎస్కిమోలు సీల్ జంతువులను వేటాడటానికి ఉపయోగించే ఆయుధం – హార్పూన్
29. చెక్క చట్రం మీద జంతువుల చర్మంతో ఎస్కిమోలు తయారుచేసుకునే పడవను ఏమని పిలుస్తారు? – కాయక్
30. ఎస్కిమోల ఆహారంలో ప్రధానమైనవి – మాంసం, చేపలు, కొవ్వు పదార్థాలు
31. చేపలు, జంతువులు దొరకనప్పుడు ఆకలితో ఉండటం ఎస్కిమోలకు పరిపాటి.
32. ఎస్కిమోలు తాము వేసవిలో పట్టుకున్న చేపలు, జంతువులను మంచును లోతుగా తవ్వి దానిలో నిల్వ ఉంచుతారు.
33. ఎస్కిమోల ప్రాంతంలో మాంసం వండటానికి లేదా కాల్చటానికి కట్టెపుల్లల కొరత ఉంటుంది. దానివల్ల చేపల్ని, మాంసాన్ని పచ్చిగానే తింటారు.
34. ఎస్కిమోలు మాంసం, చేపలు చెడిపోకుండా ఉండటానికి సీల్ లేదా తిమింగళం నూనెలో ముంచుతారు.
35. ఎస్కిమోల భాషలో ఇగ్లూ అంటే – ఆశ్రయం
36. ఇగ్లూ అంటే మంచుతో చేసిన గుండ్రటి ఇళ్లని మనం అనుకుంటాం. కానీ ఏ రకమైన ఇంటినైనా ఇగ్లూ అనే అంటారు.
37. వేసవిలో చాలామంది ఎస్కిమోలు జంతు చర్మాలతో చేసిన గుడారాలలో నివసిస్తారు.
38. పశ్చిమ అలస్కాలో వాల్‌రస్ చర్మంతో గుడారాలను తయారు చేస్తారు.
39. అలస్కా ఉత్తర తీరంలో దుంగలు, తిమింగళపు పక్కటెముకలతో గుండ్రటి ఇళ్లు కడతారు.
40. గ్రీన్‌లాండ్‌లో రాతి పలకలతో ఇళ్లు కడతారు.
41. తూర్పు, మధ్య ప్రాంతాల్లో మంచు ఇళ్లను కట్టుకుంటారు.
42. ఎస్కిమోలు ధరించే బూట్లను ఏమంటారు? – ముక్‌లుక్‌లు
43. ఎస్కిమోలు ధరించే తలను కప్పే టోపీ ఉండే కోటును ఏమంటారు? – పర్కా
44. ఎస్కిమోలు తమ దుస్తులను దేనితో తయారు చేసుకుంటారు? – జంతు చర్మాలు
45. ఎస్కిమోలు తలను కప్పే టోపీ ఉండే కోట్లు వేసుకుంటారు. దానిని ఏమని పిలుస్తారు? – పర్కాలు
46. జీవితం, ఆరోగ్యం, రోగాలు, ఆకలి, మరణాలు వంటి వాటిని ఆత్మలు నియంత్రిస్తాయని ఎస్కిమోలు నమ్ముతారు.
47. ఎస్కిమోలు నమ్మిన అతీత శక్తిని ఏమని పిలుస్తారు? – శిల
48. ఎస్కిమోల జీవనం, ఆరోగ్యం, ఆహార దేవత ఎవరు? – సెడ్నా
49. ఎస్కిమోలు ఏయే సమయాల్లో సంబరాలు చేసుకుంటారు? – 1.జననం, మరణం సమయంలో 2.వేట బాగా దొరినప్పుడు లేదా అస్సలు దొరకనప్పుడు
50. ఎస్కిమోల మత ఆచారాలను నిర్వహించే వారిని ఏమని పిలుస్తారు? – షమూన్లు
51. ఎస్కిమోలు ఏయే అంశాల్లో పోటీలు నిర్వహించుకుంటారు? – కుస్తీ, పరుగు, హార్పూన్ విసరటం

M.V.Reddy-8978500780

52. ఎస్కిమోలు మొట్టమొదట చూసిన బయటి వాళ్లు – వైకింగ్‌లు
53. ఐస్‌లాండ్ నుండి వచ్చి గ్రీన్‌లాండ్‌లో నివాసం ఏర్పరుచుకున్న బయటివాళ్లు ఎవరు?– వైకింగ్‌లు
54. 1576–78 కాలంలో బాఫిన్ దీవులను సందర్శించిన బ్రిటీష్ సముద్ర యాత్రికుడు – మార్టిన్ ఫ్రాస్ బిషర్
55. బయటివాళ్లు రావడంవల్ల ఎస్కిమోల కలిగిన ప్రమాదం – నిరోధక శక్తి లేదా సహజ నివారణ లేని కొత్త రోగాలు
56. ఎస్కిమోలు, బయటివాళ్ల మధ్య సంబంధాన్ని 'వృద్ధి, పతనం' అంటారు.
57. ఎస్కిమోల వృద్ధి దశలుః
తిమింగళాల వేట దశ (1859–1910), జంతువుల చర్మాల ఆధునిక వ్యాపారం (1925–1950),
రక్షణకై సైనిక శిబిరాల నిర్మాణం (1950ల మధ్యకాలం), పట్టణాల నిర్మాణం (1960ల మధ్యకాలం),
చమురు అన్వేషణ, అభివృద్ధి (1970లు)

## 5. అడవులు – వినియోగం, సంరక్షణ

1. అడవి అనే దానికి ఒక తేలికైన నిర్వచనం – చెట్లతో ఉన్న విశాలమైన భూభాగం.
2. అడవికి ఉండాల్సిన లక్షణాలు –
   → విశాలమైన భూభాగంలో చెట్లు పెరుగుతూ ఉండాలి.
   → చెట్లు, పొదలు, తీగల పెరగడంలో మానవ జోక్యం ఉండకూడదు.
   → చెట్లు, జంతువులు సహజంగా జీవిస్తూ వృద్ధిచెందాలి.
3. ప్రపంచంలో అడవులు పెరగని ప్రాంతాలు –
   → ఆర్కిటిక్ ప్రాంతాలు
   → మంచుతో కప్పి ఉండే హిమాలయ ప్రాంతాలు
   → ఇసుక, రాళ్లతో ఉండే ఎడారి ప్రాంతాలు
   → ఇసకతో కూడిన తీర ప్రాంతాలు
4. అడవులను ప్రభావితం చేసే అంశాలు ఏవి? – వర్షపాతం, ఉష్ణోగ్రత
5. బాగా చలిగా ఉండి, మంచు కూడా కురిసే ప్రాంతాలలో పెరిగే అడవులు – కోనిఫెరస్ అడవులు
6. కోనిఫెరస్ అడవులలో పెరిగే ముఖ్యమైన వృక్షాలు – దేవదారు చెట్లు
7. చాలా ఎక్కువ వర్షపాతంతో పాటు అధిక ఉష్ణోగ్రతలు ఉండే ప్రాంతాలలో పెరిగే అడవులు – సతత హరిత అడవులు
8. సతత హరిత అడవులు ఎందుకు పచ్చగానే ఉంటాయి? – ఇక్కడి చెట్లు ఆకులను రాల్చుటకు ప్రత్యేక కాలం లేదు. ఆకులు రాలడం, చిగుళ్లు రావడం అన్ని కాలాల్లో ఉంటుంది.
9. భారతదేశంలో సతత హరిత అడవులు ఎక్కడెక్కడ ఉన్నాయి? – కేరళ, అండమాన్
10. సతత హరిత అడవులలో పెరిగే ముఖ్య వృక్ష జాతులు ఏవి? – కదంబం, వెదురు, నేరేడు
11. హిమాలయాలల్లోని సతత హరిత అడవులను ఏమని పిలుస్తారు? – దేవదారు అడవులు
12. పశ్చిమ కనుమలల్లోని అనైముడి ప్రాంతంలో పెరిగే అడవులు ఏవి? – సతత హరిత అడవులు
13. హిమాలయాల్లోని గుల్‌మార్గ్‌లోని అడవులు ఏవి? – దేవదారు అడవులు
14. దేవదారు అడవుల ముఖ్య లక్షణాలు –
   → సంవత్సరమంతా పచ్చగానే ఉంటాయి.
   → ఆకులు సన్నగా సూదులు మాదిరిగా ఉంటాయి.
   → శంకువులు వంటి పునరుత్పత్తి భాగాలు ఉంటాయి.
   → మంచు కురిసే ప్రాంతాలలో మాత్రమే పెరుగుతాయి.
   → చెట్లు పెంకుటిల్లు కప్పు మాదిరి మధ్యలో ఎత్తుగా ఉండి మంచు నిలువనీయకుండా రెండు వైపులా కిందకి ఉంటుంది
15. కొద్ది నెలలపాటే వర్షాలు పడి, సంవత్సరంలో అధిక భాగం పొడిగా, వెచ్చగా ఉండే ప్రాంతాలలో పెరిగే అడవులు ఏవి? – ఆకురాల్చు అడవులు
16. మన రాష్ట్రంలోని ఏ అడవులు ఉన్నాయి? – ఆకురాల్చు అడవులు
17. ఆకురాల్చు అడవులలో పెరిగే చెట్లు ఏవి? – మద్ది, టేకు, వెలగ, వేప, బూరగ
18. మన రాష్ట్రంలోని శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలోని అడవుల్లో పెరిగే చెట్లు – వేగి, ఏగిస, మద్ది, బండారు, జెట్టెగి
19. మన రాష్ట్రంలోని కడప, కర్నూలు జిల్లాలలోని అడవుల్లో పెరిగే చెట్లు – మద్ది, టేకు, వెలగ, వేప, బూరగ, మోదుగ
20. చాలా తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు ఉండే పొడి ప్రాంతాలలో పెరిగే అడవులు ఏవి? – ముళ్ల అడవులు

M.V.Reddy-8978500780

21. ముళ్ల అడవులలో పెరిగే వృక్ష జాతులు – తుమ్మ, బలుస, రేగి, చందనం, వేప
22. మన రాష్ట్రంలో ముళ్ల అడవులు ఏ జిల్లాలలో ఉన్నాయి? – కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు
23. మన రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలో ఏ అడవులు ఉన్నాయి? – ముళ్ల అడవులు
24. చిత్తడి నేలల్లోనూ, సముద్ర అలల ప్రభావిత నేలల్లోనూ పెరిగే అడవులు ఏవి? – మడ అడవులు
25. మడ అడవులలో ప్రధానంగా ఏ చెట్లు పెరుగుతాయి? – పొన్న, మడ, కదిలి, బెల్ల
26. ఆంధ్రప్రదేశ్‌లో అడవుల విస్తీర్ణం ఎంత? – 64,000 చ.కి.మీ.
27. ఆంధ్రప్రదేశ్ మొత్తం భూవిస్తీర్ణంలో అడవుల శాతం ఎంత? –23%
28. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సంవత్సరం ఎన్ని చ.కి.మీ.ల మేర అడవి తగ్గిపోతూ ఉంది? – 100 చ.కి.మీ.
29. ఉత్తర కోస్తా ప్రాంతంలో అడవుల మీద ఆధారపడి ఎంత శాతం మంది జీవిస్తున్నారు? –20%
30. కోస్తా ప్రాంతంలో అటవీ ఉత్పత్తుల సేకరణపై ఆధారపడి ఎంత శాతం మంది జీవనం సాగిస్తున్నారు? – 50%
31. జీవనోపాధి కోసం అడవులపై ఆధారపడిన వారిలో ముఖ్యమైన వారు – గిరిజనులు
32. మన రాష్ట్రంలోని అడవులలో ఎంత శాతం మంది గిరిజనులు నివసిస్తున్నారు? – 50%
33. కోస్తా ప్రాంతంలో అటవీ ఉత్పత్తుల సేకరణపై ఎంత శాతం మంది ఆధారపడి ఉన్నారు? – 60%
34. అటవీ ప్రాంతాలలో గిరిజనులు చేసే వ్యవసాయ విధానం ఏది? – పోడు వ్యవసాయం
35. పోడు వ్యవసాయంలో ప్రతి కొద్ది సంవత్సరాలకు సాగుచేసే భూమి మారుతూ ఉంటుంది.
36. బ్రిటీష్‌వారి రాక గిరిజనుల జీవితాలపై చూపిన ప్రభావం – అడవులపై తమ అధికారం, హక్కులనూ కోల్పోయారు.
37. 1864, 1878లో చట్టాలు చేయడం ద్వారా బ్రిటీష్‌వారు ఏర్పాటు చేసిన శాఖ ఏది? – అటవీ శాఖ
38. అడవులను 'రక్షిత', 'రిజర్వ్' అడవులు అని రెండు రకాలుగా వర్గీకరించారు.
39. రిజర్వ్ అడవులలోకి ఎవరూ ప్రవేశించడానికి అనుమతి లేదు. రక్షిత అడవులను ప్రజలు వినియోగించుకోవచ్చు.
40. గోండులు, కోలాంలు అనే గిరిజన జాతులు ఎక్కడ నివసిస్తున్నారు? – తెలంగాణ
41. అటవీ విస్తీర్ణం తగ్గిపోవడానికి కారణాలు –
    → గిరిజనులు చేసే పోడు వ్యవసాయం
    → గనుల తవ్వకం
    → కర్మాగారాల నిర్మాణం
    → రైలు, రోడ్డు మార్గాల నిర్మాణం
    → నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం
42. జాతీయ అటవీ విధానాన్ని ప్రకటించిన సంవత్సరం – 1988
43. 1988 జాతీయ అటవీ విధానం యొక్క ముఖ్య ఉద్దేశ్యము – అడవుల రక్షణ, పునరుద్ధరణలో గిరిజనులను భాగస్వామ్యం చేయడం
44. ఉమ్మడి అటవీ యాజమాన్యం (జె.ఎఫ్.ఎమ్.–జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్)అంటే – అటవీశాఖ మరియు స్థానిక ప్రజలు అడవులను కాపాడటం
45. ఉమ్మడి అటవీ యాజమాన్యం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ పేరుతో అమలుపరుస్తోంది? – ప్రజా అటవీ యాజమాన్యం (కమ్యూనిటి ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ – సి.ఎఫ్.యమ్.)
46. అడవులపై గిరిజనులకు గల హక్కులను పునరుద్ధరించడానికి పార్లమెంటు ఏ సంవత్సరంలో చట్టం చేసింది? – 2006

M.V.Reddy - 8978590780

## 6. ఖనిజాలు, గనుల తవ్వకం

1. ఖనిజం అంటే – భూమి లోపల నుండి తవ్వి తీసే పదార్థం
2. ఖనిజాలకు ఉదాహరణ – మట్టి, ఇసుక, భూగర్భజలం, సున్నం, గ్రానైట్ రాయి, బొగ్గు, సహజ వాయువు
3. వాడుకున్న తర్వాత మళ్లీ మళ్ళీ పొందగల వనరులను ఏమంటారు? – పునరుద్ధరింపబడే వనరులు
4. వాడుకున్న తర్వాత మళ్లీ తయారు చేయడానికి వీలులేని వనరులను, అంతరించిపోయే వనరులను ఏమంటారు? – పునరుద్ధరించడానికి వీలులేని వనరులు
5. పునరుద్ధరించబడే వనరులకు ఉదా॥ – గాలి, నీరు, అడవులు, సూర్య కాంతి
6. పునరుద్ధరించడానికి వీలులేని వనరులు లేదా అంతరించిపోయే వనరులకు ఉదా॥ – బొగ్గు, ముడి చమురు
7. భారతదేశంలో నిల్వలు అయిపోవడంవల్ల ప్రస్తుతం మూసివేయబడిన బంగారు గని ఏది? – కోలార్ బంగారు గని
8. లోహ ఖనిజాలకు ఉదా॥ – ఇనుము, బాక్సైట్, రాగి

9. అలోహ ఖనిజాలకు ఉదా॥ – మైకా, జిప్సిం, వజ్రపు రాళ్లు, సున్నపు రాయి
10. ఇంధన వనరులకు ఉదా॥ – బొగ్గు, పెట్రోలియం, సహజవాయువు
11. తనకు తానుగా పునరుద్ధరించపబడే ఖనిజం ఏది? ------------
12. అల్యూమినియం ఏ ఖనిజం నుండి తయారు చేస్తారు? – బాక్సైట్
13. విమానాలు, విద్యుత్ తీగల తయారీ, ఆహార పదార్థాల ప్యాకేజింగ్‌కు విస్తృతంగా ఉపయోగించే ఖనిజం – అల్యూమినియం
14. మెరిసే ఖనిజం అని దేనికి పేరు? – మైకా లేదా అభ్రకం
15. విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్ పరిశ్రమలో విస్తృతంగా ఉపయోగించే ఖనిజం ఏది? –మైకా
16. విద్యుత్ నిరోధకంగా పనిచేసే ఖనిజం ఏది? – మైకా
17. స్టెయిన్ లెస్ పాత్రల తయారీకి ఉపయోగించే ఖనిజం ఏది? – క్రోమియం
18. పాత్రలు తుప్పు పట్టకుండా ఉండటానికి ఏ లోహాన్ని వాడతారు? – క్రోమియం
19. ఇళ్లకి పైకప్పుగానూ విస్తృతంగా వాడే ఖనిజం ఏది? – అస్బెస్టాస్
20. బెరైటీస్ నుండి తయారు చేసే లోహం ఏది? – బేరియం
21. ముడిచమురు, సహజవాయువు కోసం చాలా లోతుగా తవ్వటానికి ఉపయోగించే ఖనిజం ఏది? – బేరియం
22. గాజు, సెరామిక్ వస్తువుల తయారీకి వాడే ఖనిజం ఏది? – ఫెల్డ్‌స్పార్
23. మన రాష్ట్రంలో ఖనిజ వనరుల స్థితి ఎలా ఉంది? – చాలా సమృద్ధిగా ఉన్నాయి.
24. గ్రానైట్ రాయి, కడప రాయిని పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం ఏది? – ఆంధ్రప్రదేశ్
25. సిమెంటు పరిశ్రమలో ఉపయోగించే ముడి పదార్థాలు ఏవి? – సున్నపురాయి, డోలమైట్
26. మన రాష్ట్రంలో ఖనిజనూనె, ఖనిజవాయువు నిక్షేపాలు గల ప్రాంతం ఏది? – కృష్ణా, గోదావరి బేసిన్
27. మన రాష్ట్రంలో వజ్రాల గనులు ఉండే జిల్లాలు ఏవి? – గుంటూరు, అనంతపురం
28. గుంటూరు జిల్లాలో వజ్రాలు లభించే ప్రాంతం ఏది? – కొల్లూరు
29. అనంతపురం జిల్లాలో వజ్రాలు లభించే ప్రాంతం ఏది? – వజ్రకరూర్
30. ప్రపంచంలోనే అతిపెద్దదైనే కోహినూర్ వజ్రం ఎక్కడ దొరికింది? – అనంతపురం జిల్లాలోని వజ్రకరూర్‌లో
31. పెద్ద గొయ్యి తవ్వడం ద్వారా ఖనిజాలను వెలికితీసే విధానం – ఓపెన్ కాస్ట్ మైనింగ్
32. భూమి లోపలకి భూగర్భ సొరంగాలను తవ్వి ఖనిజాలను వెలికితీసే విధానం – భూగర్భమైనింగ్
33. ముడిచమురు, సహజవాయువులను వెలికి తీస్తున్న ప్రదేశం – బాంబే హై
34. భారతదేశంలో గనుల ద్వారా ఎంతమంది ఉపాధి పొందుతున్నారు? – 10 లక్షలు
35. ఆంధ్రప్రదేశ్‌లో గనుల ద్వారా ఎంత మంది ఉపాధి పొందుతున్నారు? – లక్షకు పైగా
36. ఖనిజాలు ఎవరికి చెందుతాయి? – దేశ ప్రజలందరికీ చెందుతాయి.
37. దేశంలోని గనులన్నిటినీ ప్రభుత్వం ఏ సంవత్సరంలో జాతీయం చేసింది? – 1970
38. భారతదేశంలో కొత్త జాతీయ ఖనిజ విధానాన్ని ప్రకటించిన సంవత్సరం – 1993
39. జాతీయ ఖనిజ విధానం, 1993 ప్రకారం – ప్రభుత్వం గనులను ప్రైవేటు కంపెనీలకు కౌలుకు ఇచ్చి, లాయల్టీ వసూలు చేస్తున్నది.
40. ఇప్పటికీ ఏ ఖనిజాలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నాయి? – అణు ఖనిజాలు
41. సింగరేణి బొగ్గు గనులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి? – తెలంగాణ
42. తెలంగాణలో నేలబొగ్గును తవ్వితీస్తున్న సంస్థ – సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్.సి.సి.ఎల్)
43. సింగరేణి సంస్థ ఏయే జిల్లాలలో బొగ్గు తవ్వకం చేస్తోంది? – ఖమ్మం, కరీంనగర్, అదిలాబాద్, వరంగల్
44. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు? – 1886
45. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటిడ్ (ఎస్.సి.సి.ఎల్.)ను బ్రిటీష్‌వారి నుండి హైదరాబాద్ నిజాం ఏ సం॥లో కొన్నాడు? – 1920
46. ప్రస్తుతం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటిడ్ (ఎస్.సి.సి.ఎల్.) ను ఎవరు నిర్వహిస్తున్నారు? – భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం
47. ప్రస్తుతం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎన్ని చోట్ల ఓపెన్ కాస్ట్ విధానంలో బొగ్గు తవ్వి తీస్తోంది? – 15
48. ప్రస్తుతం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎన్ని చోట్ల భూగర్భ మైనింగ్ ద్వారా బొగ్గు తవ్వి తీస్తోంది? – 35
49. 2012లో సింగరేణి కాలరీస్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు ఎంతమంది? – 65,000
50. గనిలో బొగ్గు లభించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు? – కోల్‌సీమ్

M.V.Reddy, 8978500780

51. బొగ్గు గనుల్లో గోడలు ప్రకాశవంతంగా ఉండటానికి ఏది పూస్తారు? – డోలమైట్
52. బొగ్గు గనుల్లో గోడలకు డోలమైట్ ఎందుకు పూస్తారు? –
   → బొగ్గు క్షీణతకు గురికాకుండా ఉండటానికి
   → బొగ్గు ఆక్సీకరణ చెందకుండా నివారించడానికి
   → గోడలు కాంతిని పరావర్తనం చేస్తూ వెలుతురును ఇవ్వడానికి
53. గనుల్లో బొగ్గు తవ్వే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు? – కోల్ ఫేస్
54. బొగ్గు గనుల్లోని కార్మికులకు తరచుగా వచ్చే వ్యాధి – నల్ల ఊపిరితిత్తులు అనే ఒక రకమైన క్షయ వ్యాధి
55. ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులవల్ల తలెత్తే సమస్యలు –
   → గ్రామ ప్రజలు నిర్వాసితులౌతారు.
   → స్థానిక జీవనోపాధులు దెబ్బ తింటాయి.
   → అడవుల విస్తీర్ణం తగ్గిపోతుంది.
   → మట్టి, రాళ్లు వాగులు, నదుల ప్రవాహానికి ఆటంకం కల్గిస్తాయి.
   → భూగర్భ జలాలు కలుషితమవుతాయి.
56. కడప జిల్లా, మంగంపేటలో ఏ ఖనిజం లభిస్తోంది? – బెరైటీస్
57. మంగంపేట బెరైటీస్ గనులు ఏ జిల్లాలో ఉన్నాయి? – కడప జిల్లా
58. ప్రపంచంలోకెల్లా బెరైటీస్ గనులు ఏ జిల్లాలో ఉన్నాయి? – కడప జిల్లా
59. మంగంపేట బెరైటీస్ గనులను ఏ శంవత్సరంలో కనుగొన్నారు? – 1960
60. మంగంపేటలో బెరైటీస్ తవ్వకం ఏ సంవత్సరం నుండి కొనసాగుతోంది? – 1963
61. ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజాలను తవ్వితీసే సంస్థ ఏది? – ఆంధ్రప్రదేశ్ ఖనిజ అభివృద్ధి కార్పొరేషన్
62. పై పొరలలో దొరికే బెరైటీస్ నాణ్యత తక్కువగానూ, లోపలి పొరల్లో దొరికే దాని నాణ్యత ఎక్కువగాను ఉంటుంది.
63. పై పొరల్లో దొరికే బెరైటీస్ బూడిదరంగులో ఉంటుంది, లోపలి పొరలలో దొరికేది మీగడ తెలుపులోనూ ఉంటుంది.
64. మంగంపేట బెరైటీస్ గనుల్లో నెలకు ఎంత ఖనిజాన్ని తవ్వి తీస్తున్నారు? – లక్ష టన్నులు
65. మంగంపేట బెరైటీస్ గనుల్లో ప్రతిరోజూ 16,000 టన్నుల వ్యర్థపదార్థాలు, 3000 టన్నుల బెరైటీస్ తవ్వి, రవాణా చేస్తారు.

## 7. ద్రవ్యం – బ్యాంకింగ్

1. డబ్బులు అమలులోకి రాని కాలంలో వ్యాపారం ఏ పద్ధతిలో జరిగేది? – వస్తుమార్పిడి పద్ధతి
2. వస్తుమార్పిడి పద్ధతిలో వస్తువులకు వస్తువులను ప్రత్యక్షంగా మార్చుకుంటారు.
3. వస్తు మార్పిడి పద్ధతిలోని ప్రధాన సమస్యలు –
   → మన వస్తువులను తీసుకుని మనకు కావాల్సిన వస్తువులు ఇచ్చే వక్తులను వెతుక్కోవాలి.
   → వస్తువులకు విలువ కట్టడం కష్టం.
   → వస్తువులను విభజించలేము
   → కొన్ని వస్తువులను భవిష్యత్ వినియోగానికి ఉపయోగించలేము
4. ద్రవ్యం వాడుకలోకి తీసుకురావడం వల్ల ప్రయోజనాలు –
   → విలువల కొలమానంగా ఉపయోగపడుతుంది.
   → భవిష్యత్తు వినియోగానికి దాచుకోవచ్చు.
   → రవాణాకు అనుకూలంగా ఉంటుంది.
5. రోమన్‌ల కాలంనాటి బంగారు నాణెం – బీసెంట్
6. మౌర్యుల కాలంనాటి వెండి నాణెం – పాణా
7. ప్రారంభంలో దేనిని డబ్బుగా ఉపయోగించారు? – స్వర్ణకారులు ఇచ్చే రసీదును
8. ప్లాస్టిక్ లేదా పాలిమర్ బ్యాంక్ నోట్ల వల్ల ప్రయోజనాలు –
   → చాలా కాలం పాటు పాడువ్వవు.
   → నకిలీ నోట్లను తేలికగా గుర్తించవచ్చు.
   → నీటికి తడవవు.
   → పర్యావరణానికి హాని చెయ్యదు.

9. భారతదేశంలో డబ్బును ముద్రించి పంపిణీ చేసే భాధ్యత గల బ్యాంక్ ఏది? – రిజర్వు బ్యాంక్
10. భారతదేశంలో తొలి బ్యాంకర్లు ఎవరు? – బెంగాల్‌లో జగత్‌సేత్‌లు, పాట్నాలో షాలు, సూరత్‌లో అరుణ్‌జీనాథ్‌జీ, మద్రాస్‌లో చెట్టియార్ మొదలైనవారు.
11. 1606లో యూరప్‌లో ప్రధాన వాణిజ్య కేంద్రం ఏది? – ఆమ్‌స్టర్ డామ్
12. ప్రపంచంలో బ్యాంకింగ్ వ్యవస్థ మొదటగా ఏ నగరంలో ఏర్పడింది? – ఆమ్‌స్టర్ డామ్
13. పొదుపులను జమ చేసుకుని, అవసరమైన వారికి అప్పులు ఇచ్చే బ్యాంకులను ఏమని పిలుస్తారు? – వాణిజ్య బ్యాంకులు
14. బ్యాంకింగ్ పరిభాషలో జమచేసుకోవడం అంటే – ప్రజల వద్ద నుండి పొదుపులను స్వీకరించడం
15. పొదుపు ఖాతాల వల్ల కలిగే ప్రయోజనాలు –
   → పొదుపుపై కొంత వడ్డీ వస్తుంది.
   → డబ్బు క్షేమంగా ఉంటుంది.
   → ఎప్పుడు కావాలంటే అప్పుడు తమ డబ్బు తీసుకోవచ్చు.
   → అడిగినప్పుడు డబ్బు చెల్లిస్తానన్న హామీ బ్యాంక్ ఇస్తుంది.
16. వయస్సు, ఆదాయం, జమ చేయవలసిన కనీస మొత్తం వంటి షరతులు ఏవీ లేకుండా ఏ బ్యాంక్ ఖాతాను తెరవవచ్చు? – ప్రాథమిక పొదుపు ఖాతా (బిఎస్‌బిడిఏ)
17. చిన్న ఖాతాలు మొదట ఎన్ని నెలల వరకు అమలులో ఉంటాయి? – 12 నెలలు
18. ప్రస్తుతం డబ్బులు చెల్లించడానికి, తీసుకోవడానికి దేనిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు? – చెక్కులు
19. చాలా మంది వ్యాపారవేత్తలు, దుకాణదారులు, కంపెనీలవారు ఏ బ్యాంక్ ఖాతాను కలిగి ఉంటారు? – కరెంటు ఖాతా
20. కరెంటు ఖాతాకు సంబంధించినది –
   → ఎన్నిసార్లయినా డబ్బు తీసుకోవచ్చు, జమ చేయవచ్చు.
   → చెక్కు ద్వారా లావాదేవీలు చేపట్టవచ్చు.
   → ఎటువంటి వడ్డీ చెల్లించదు, అదనంగా సేవా రుసుం వసూలు చేస్తుంది.
21. రోజులో ఏ సమయంలోనైనా నగదును జమ చేయడానికి, తీసుకోవడానికి కల్పించిన సౌకర్యం ఏది? – ఏ.టి.ఎమ్.
22. నగదు తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా మన ఖాతాలోంచి చెల్లింపులు చేయటానికి వీలు కల్పించే బ్యాంకింగ్ సౌకర్యం ఏది ? – డెబిట్ కార్డు
23. ఇంటర్నెట్ ద్వారా బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించడానికి సహాయం చేసే సౌకర్యం – నెట్ బ్యాంకింగ్
24. ఏ.టి.యమ్. అంటే – ఆటోమేటెడ్ టెల్లర్ మిషిన్
25. కంప్యూటర్లతోనూ, ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్యమాలతోనూ బ్యాంక్ కార్యకలాపాలు నిర్వహించడాన్ని ఏమంటారు? – ఇంటర్నెట్ బ్యాంకింగ్ లేదా ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్
26. మైనర్లు కోసం ఏ బ్యాంక్ ఖాతాను తెరవవచ్చు? – పొదుపు / ఫిక్స్‌డ్ / రికరింగ్ బ్యాంక్ డిపాజిట్ ఖాతా
27. ఒక నిర్ణీత కాలంలోపల డబ్బు తీసుకోవడానికి వీలు లేని డిపాజిట్ – ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా రికరింగ్ డిపాజిట్
28. ఫిక్స్‌డ్ డిపాజిట్‌లకు సంబంధించిన విషయాలు – 1. నిర్ణీత కాలంలోపల డబ్బును తీసుకోవడానికి వీలులేదు. 2. ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై ఎక్కువ వడ్డీ లభిస్తుంది.
29. వడ్డీ 8% అయితే, 5 సంవత్సరాల తర్వాత మనస్వికి ఎంత డబ్బు వస్తుంది? – 1000×8%×5= 6,000
30. ఎస్.హెచ్.జి. అంటే – స్వయం సహాయక సంఘం

## 8. జీవనోపాధులు – సాంకేతిక విజ్ఞాన ప్రభావం

1. ఒక కొత్త యంత్రాన్ని లేదా ఉత్పత్తి విధానాన్ని తొలిసారిగా కనుక్కొన్నపుడు దానిని ఆవిష్కరణ అంటారు.
2. కర్మాగారాలలో పని విధానాన్ని పూర్తిగా మార్చివేసిన ఆవిష్కరణ – ఆవిరి యంత్రం
3. అమెరికాలో కార్ల ఉత్పత్తిని వేగవంతం చేయడానికి అసెంబ్లీ లైనింగ్ విధానాన్ని ప్రవేశపెట్టినవాడు – హెన్రీ ఫోర్డ్
4. రైల్వే మార్గాల నిర్మాణానికి దోహదం చేసిన ఆవిష్కరణ – ఆవిరి యంత్రం
5. వ్యవసాయరంగంలో సాంకేతిక విజ్ఞాన ప్రభావం ఏ విధంగా దోహదం చేసింది? – 1.ఉత్పత్తిలో పెరుగుదల 2. గ్రామీణ నిరుద్యోగం పెరుగుదల
6. 1991–2009లో భారతదేశంలో ఆహార ధాన్యాల వార్షిక ఉత్పత్తి – 229 మిలియన్ టన్నులు
7. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ ప్రభావం – పశువుల వినియోగం తగ్గుతోంది.
8. పెద్ద పెద్ద కమతాలలో మాత్రమే యంత్రాలను ఉపయోగించడానికి సాధ్యమవుతుంది.

M.V.Reddy - 8978500780

9. వ్యవసాయంలో వరికోత యంత్రాల వినియోగంవల్ల నష్టం – గ్రామీణ ప్రాంతాలవారు ఉపాధిని అవకాశాలు కోల్పోతారు.
10. వ్యవసాయంలో కంబైన్డ్ హార్వెస్టర్ చేసే పనులు – పంటను కోయడం, నూర్పిడి చేయడం, పోత పోసి గింజ పొల్లును వేరు చేయడం
11. ఈనాడు వస్త్ర పరిశ్రమలో ఉపాధి పొందుతున్న వారి సంఖ్య సుమారు – 10 కోట్లు
12. భారతదేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమ – వస్త్ర పరిశ్రమ
13. ప్రస్తుతం మన దేశంలో ఎన్ని మరమగ్గాలు పనిచేస్తున్నాయి? – 23 లక్షలు
14. మన దేశంలో మరమగ్గం కేంద్రాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు ఏవి? – తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్
15. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని మరమగ్గాలు ఉన్నాయి? – 50,000
16. మన దేశంలో మరమగ్గాల ద్వారా ఎంతమందికి ఉపాధి లభిస్తోంది? – 60 లక్షలు
17. 1988లో వివిధ రాష్ట్రాలలో 33 లక్షల ఉన్న చేనేత మగ్గాలు, 2009–10 నాటికి ఎంతకు తగ్గిపోయాయి? – 24 లక్షలు
18. 1988లో చేనేత మగ్గాలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది? – తమిళనాడు
19. 2009లో చేనేత మగ్గాలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది? – తమిళనాడు
20. 2009లో అతి తక్కువ చేనేత మగ్గాలు ఉన్న రాష్ట్రం ఏది? – పంజాబ్
21. 1988లో ఆంధ్రప్రదేశ్‌లో 5,29,000 చేనేత మగ్గాలు ఉండగా, వాటి సంఖ్య 2009 నాటికి 1,24,700కు తగ్గింది.
22. ప్రతి కార్మికునికి చేనేతలో కంటే మర మగ్గాలమీద ఎన్ని రెట్లు బట్ట ఎక్కువ ఉత్పత్తి అవుతోంది? – 6 రెట్లు
23. ప్రపంచంలో భారతదేశ టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్ ఏ స్థానంలో ఉంది? – మూడవ స్థానం
24. భారతదేశంలో మొబైల్ ఫోనుల సంఖ్య 2001లో 50 లక్షల నుంచి 2012 మే నాటికి 92.9 కోట్లకు చేరింది.
25. భారతదేశంలో మొబైల్ ఫోన్‌ల వాడకం ఎప్పటి నుండి అందుబాటులోకి వచ్చింది? – 1995

## 9. ప్రజారోగ్యం – ప్రభుత్వం

1. ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడం ఎవరి బాధ్యత? – ప్రభుత్వం బాధ్యత
2. ప్రజల ప్రాథమిక అవసరాలు ఏవి? – స్వచ్ఛమైన త్రాగునీరు, కనీస ఆహారం, విద్య, ఆరోగ్యం
3. రోగాలను నివారణకు, ఆరోగ్యకర జీవనానికి అవసరమైనవి– పౌష్టికాహారం, సురక్షిత మంచినీరు, పారిశుద్ధ్య సదుపాయాలు
4. ప్రపంచంలో ఔషధాలు తయారు చేయడంలో భారతదేశ స్థానం – 4వ స్థానం
5. ప్రపంచంలోకెల్లా అధికంగా వైద్య కళాశాలలు ఉన్న దేశం – భారతదేశం
6. ప్రతి సంవత్సరం భారతదేశంలో ఎంతమంది అర్హత పొందుతున్నారు? – 15,000 మంది
7. 1995లో భారతదేశంలోని ఆసుపత్రులు ఎన్ని? – 2,717
8. 2000 నాటికి భారతదేశంలో ఆసుపత్రులు ఎన్ని? – 18,218
9. గ్రామ స్థాయిలో వైద్య సేవలు అందించే కార్యకర్త – ఆశ కార్యకర్త (ఏ.ఎస్.హెచ్.ఏ)
10. ఆశ (ఏ.ఎస్.హెచ్.ఏ.) అంటే – అక్రిటెడ్ సోషల్ హెల్త్ ఆక్టవిస్ట్
11. మన రాష్ట్రంలో ఎంతమందికి ఒక ఆరోగ్య ఉప కేంద్రం ఉంది? – 5000 మందికి
12. గ్రామీణ ప్రాంతాలలోని వైద్యశాలలు ఏవి? – ఆరోగ్య ఉప కేంద్రాలు
13. ఆరోగ్య ఉప కేంద్రంలో ఉండే వైద్య అధికారి – బహుళ ఉద్దేశ ఆరోగ్య సహాయకులు (మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు)
14. మండల స్థాయిలో ఉండే వైద్యశాలలను ఏవి? – ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు
15. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంతమంది జనాభాకు సేవలు అందిస్తుంది? – 30,000
16. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కంటే పై స్థాయిలో ఉండే ఆరోగ్య కేంద్రం ఏది? – ప్రజా ఆరోగ్య కేంద్రం
17. ప్రజా ఆరోగ్య కేంద్రం అనేది ఎన్ని పడకల ఆసుపత్రి? – 30 పడకలు
18. ప్రత్యేక వైద్య నిపుణులు ఏ ఆరోగ్య కేంద్రంలో ఉంటారు? – ప్రజా ఆరోగ్య కేంద్రంలో
19. డివిజన్ స్థాయి ఆసుపత్రిలో ఎన్ని పడకలు ఉంటాయి? – 100
20. అత్యవసర సమయాల్లో ఫోన్ చేయగానే చేరుకుని ప్రథమ చికిత్స అందించడానికి ఏర్పాటు చేసిన సేవ – 108 సేవ
21. ప్రతి నెలా ఆరోగ్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు అందించేది – 104 సేవ
22. భారతదేశ జనాభాలో ఎంత శాతం మంది జబ్బుపడినప్పుడు అవసరమైన మందులు కొనగల స్థితిలో ఉన్నారు? – 20%
23. దేశంలో ఎంత శాతం మంది వైద్య ఖర్చులకోసం తమ ఆస్తులు అమ్ముకోవడం, అప్పుచేయడం చేస్తున్నారు? – 40%
24. నీళ్ల వల్ల వ్యాపించే వ్యాధులు ఏవి? – విరేచనాలు, కలరా
25. మన దేశంలో ప్రతి రోజూ నీటి సంబంధిత వ్యాధుల వల్ల ఎంతమంది మరణిస్తున్నారు? – 1600

26. దేశంలో నీళ్ల సంబంధిత వ్యాధులవల్ల చనిపోతున్నవారిలో ఎక్కువ మంది ఏ వయస్సువారు?- 5 సం॥ లోపు పిల్లలు
27. కనపడని ఆకలి అంటే – ప్రజలకు తినడానికి ఆహారం దొరుకుతుంది. కానీ సరిపడేటంత దొరకదు.
28. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అంటువ్యాధులవల్ల మరణించే అయిదేళ్లలోపు పిల్లల్లో ప్రతి ఒకదానికి కారణం – పోషకాహారం
29. ఆంధ్రప్రదేశ్‌లో అయిదు సంవత్సరాల లోపు పిల్లల్లో వయస్సుకు తగ్గ బరువులేని వాళ్ల శాతం – 33%

## 10. బ్రిటీష్, నిజాంల పాలనలో భూసంస్కరణలు, కౌలుదార్లు

1. మొఘల్ చక్రవర్తుల కాలంలో రైతాంగం నుండి శిస్తును ఎవరు వసూలు చేసేవారు? – జమీందారులు
2. తెలంగాణ ప్రాంతంలోని జమీందారుల ఇళ్లను ఏమని పిలిచేవారు? – గడీలు
3. మొఘలుల కాలంలో రైతాంగానికీ, ప్రభుత్వానికీ మధ్య మధ్యవర్తులు ఎవరు? – జమీందారులు
4. జమీందారులు సొంతంగా సాగు చేసుకునే భూములను ఏమని పిలిచేవారు? – ఖుద్‌ఖాస్త్
5. జమీందారుల భూములను సాగుచేసే భూమిలేని రైతులను ఏమని పిలిచేవారు? – కౌలుదార్లు
6. బ్రిటీష్‌వారు భారతీయ రైతులను ఏ పంటలు పండించమని ఒత్తిడి చేశారు? – పత్తి, నీలిమందు, చెరుకు, గోధుమ వంటి వాణిజ్య పంటలు
7. 1793లో శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిని ప్రవేశపెట్టిన గవర్నర్ జనరల్ – కార్న్‌వాలీస్
8. శాశ్వత శిస్తునిర్ణయ పద్ధతిలో భూమి శిస్తు వసూలు ఎలా జరిగేది? – వేలం ద్వారా అంగీకరించిన శిస్తులను వసూలుచేసే అధికారం జమీందారులకు ఇవ్వబడింది.
9. శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతికి మరో పేరు – జమీందారీ పద్ధతి
10. శాశ్వత శిస్తునిర్ణయపద్ధతి ప్రకారం శిస్తులో జమీందారులు, ప్రభుత్వం వాటా – 90% ప్రభుత్వానికి, 10% జమీందారులకు
11. శాశ్వత శిస్తునిర్ణయపద్ధతి ద్వారా ఎవరు ఎక్కువ లాభపడ్డారు? – జమీందారులు
12. శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిలో గల లోపాలు –
    → జమీందారులు వేలంలో అంగీకరించిన దానికంటే ఎక్కువ శిస్తును వసూలు చేశారు.
    → భూమిని అభివృద్ధిచేయడానికి జమీందారులు ఎటువంటి ఆసక్తి కనబరచలేదు.
13. సైనికుల నిర్వహణకు చెల్లించాల్సిన మొత్తాలు బాకీ పడినందువల్ల నిజాం రాజు ఏ జిల్లాలను బ్రిటీష్ పరం చేశాడు? – బళ్ళారి, అనంతపురం, కడప, కర్నూలు
14. సీడెడ్ జిల్లాలు అంటే ఏవి? –బళ్ళారి, అనంతపురం, కడప, కర్నూలు
15. 1800 నవంబర్‌లో సీడెడ్ జిల్లాకు కలెక్టర్‌గా నియమించబడిన వ్యక్తి – థామస్ మన్రో
16. సీడెడ్ జిల్లాల్లోని పాలెయగార్ల తిరుగుబాట్లను అణచివేసిన అధికారి – థామస్ మన్రో
17. పాలెగార్లు అంటే – బ్రిటీష్ పాలనను వ్యతిరేకిస్తూ నిరంతరం దాడులు, దోపిడీలు కొనసాగించేవాళ్లు.
18. భూమి శిస్తు వసూలులో రైత్వారీ విధానాన్ని ప్రవేశపెట్టినది – థామస్ మన్రో
19. భూ యజమానులు లేదా సాగుదారుల నుండి నేరుగా శిస్తు వసూలు చేసే పద్ధతి – రైత్వారీ పద్ధతి
20. ప్రతి భూఖండానికి సర్వే నెంబర్ ఇచ్చి, దానికి చట్టబద్ధ యజమానులు ఎవరో నిర్ణయించే పద్ధతి ఏది? – రైత్వారీ పద్ధతి
21. రైత్వారీపద్ధతిలో శిస్తును నిర్ణయించడానికి పరిగణలోకి తీసుకునే అంశాలు – పంట దిగుబడి, పంట ధరలు, మార్కెట్ పరిస్థితులు
22. 1801–02లో రాయలసీమ ప్రాంతంలోని రైతులకు అప్పులు ఇప్పించిన ఆంగ్లేయుడు – థామస్ మన్రో
23. ప్రభుత్వం రైతులకు తండ్రి స్థానంలో ఉండి రక్షణ కల్పించాలని చెప్పిన కలెక్టర్ – థామస్ మన్రో
24. 1849లో ధవళేశ్వరం వద్ద ఏ నదిపై ఆనకట్టను నిర్మించారు? – గోదావరి
25. 1849లో ధవళేశ్వరం వద్ద గోదావరినదిపై ఆనకట్టను నిర్మించిన ఆంగ్లేయుడు – సర్ ఆర్థర్ కాటన్
26. 1854లో విజయవాడ వద్ద ఏ నదిపై ఆనకట్టను నిర్మించారు? – కృష్ణా నది
27. విజయవాడ వద్ద కృష్ణా నదిపై నిర్మించిన ఆనకట్ట పేరు – ప్రకాశం బ్యారేజీ
28. రాయలసీమలోని మెట్ట భూములకు నీళ్లు అందించే కాలువ – కర్నూలు, కడప కాలువ (కె.సి.కెనాల్)
29. అమెరికాలో అంతర్యుద్ధం మొదలైన సంవత్సరం – 1861
30. అమెరికాలో అంతర్యుద్ధం ముగిసిన సంవత్సరం – 1865
31. 1861లో భారతదేశంలో ప్రత్తి ధరలు గణనీయంగా పెరగడానికి కారణం – అమెరికాలో అంతర్యుద్ధం మొదలవడం
32. 1865లో భారతదేశంలో ప్రత్తి ధరలు పడిపోవడానికి గల కారణం – అమెరికాలో అంతర్యుద్ధం ముగియడం

M.Reddy - 8978500780

33. వసూలు చేసిన శిస్తులో నిజాంకు చెల్లించే మొత్తాన్ని ఏమని పిలిచేవారు? - పేష్‌కష్
34. నిజాం సొంత జాగీర్‌ను ఏమని పిలిచేవారు? - సర్ఫ్ ఏ ఖాస్
35. నిజాం పాలనలో 1000 ఎకరాలకు పైగా భూమి ఉన్న దొరలు ఎందరు ఉండేవారు? - 550
36. తెలంగాణ ప్రాంతంలో లక్ష ఎకరాలు ఉన్న భూస్వాములు ఎవరు? - విస్నూరు రామచంద్రా రెడ్డి, జన్నారెడ్డి ప్రతాపరెడ్డి
37. 1865-1966లో ఆంధ్రప్రాంతంలో సంభవించిన తీవ్రమైన కరువు - గంజాం కరువు
38. ఆంధ్రప్రదేశ్‌లో తరచుగా కరువులు వచ్చే ప్రాంతం - రాయలసీమ
39. 19వ శతాబ్దం ద్వితీయార్థంలో రాయలసీమలో ఎన్ని కరువులు వచ్చాయి? - 11
40. భారతదేశంలో జరిగిన రైతాంగ ఉద్యమాలు ఏవి? - 1860ల నాటి డెక్కన్ తిరుగుబాటు, రంపా ఫితూరీలు, మొప్లా తిరుగుబాటు

## 11 ఎ. జాతీయోద్యమం, తొలిదశ (1885-1919)

1. 1857 తిరుగుబాటులో ఎవరెవరు పాల్గొన్నారు? - సైనికులు, సాధారణ రైతులు, చేతివృత్తులవారు, రాజులు
2. భారతదేశంలో ఆంగ్ల విద్యావ్యాప్తి వల్ల కలిగిన ప్రయోజనాలు
   → మేధావులు సమాజంలోని అన్యాయాలను, అసమానతలను వ్యతిరేకించారు.
   → ప్రజాస్వామిక రాజకీయ వ్యవస్థను కోరుకున్నారు.
   → బ్రిటీష్ పాలనలోని అన్యాయాలను, దోపిడీని అంతం చేయడానికి పోరాడారు.
3. 1866లో 'ఈస్ట్ ఇండియా అసోసియేషన్' ను ఏర్పాటు చేసిన నాయకుడు -దాదాభాయి నౌరోజీ
4. దాదాభాయి నౌరోజీ ఈస్ట్ ఇండియా అసోషియేషన్‌ను ఎక్కడ ఏర్పాటు చేశాడు? - లండన్
5. భారతదేశంలోని వివిధ ప్రాంతాల రాజకీయ కార్యకర్తలందరినీ ఉమ్మడి వేదికగా పనిచేసిన సంస్థ -భారత జాతీయ కాంగ్రెస్
6. భారత జాతీయ కాంగ్రెస్ ఏ సంవత్సరంలో ఏర్పాటైంది? - 1885
7. భారత జాతీయ కాంగ్రెస్ ఏ నగరంలో ఏర్పాటైంది? - బొంబాయి
8. భారత జాతీయ కాంగ్రెస్ తొలి సమావేశానికి ఎవరు అధ్యక్షత వహించారు? - డబ్ల్యు.సి.బెనర్జీ
9. 1885లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ తొలి సమావేశానికి ఎంతమంది ప్రతినిధులు హాజరయ్యారు? - 72 మంది
10. భారత జాతీయ కాంగ్రెస్ స్థాపనలో ప్రధాన పాత్ర పోషించిన పదవీ విరమణ చేసిన బ్రిటీష్ అధికారి - ఏ.ఓ.హ్యూమ్
11. భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యాలు -
   → ప్రజలలో జాతీయతా భావాన్ని కలిగించి, వాళ్లని సమైక్యపరచడం.
   → దేశంలోని వివిధ ప్రాంతాల రాజకీయ కార్యకర్తలందరికీ ఒక ఉమ్మడి రాజకీయ వేదికను ఏర్పాటు చేయడం.
   → దేశంలో ప్రజాస్వామిక భావనలు, పని విధానాన్ని ప్రోత్సహించడం
12. ప్రతి సంవత్సరం ఏ నెలలో భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలు జరుగుతాయి? - డిసెంబర్
13. భారతదేశంలో మొదటి మహిళా గ్రాడ్యుయేట్ ఎవరు? - కాదంబరీ గంగూలీ
14. భారత జాతీయోద్యమంలో మితవాదుల దశ ఏది? - 1885 నుండి 1905 వరకు
15. మితవాదుల ప్రధానమైన కోరికలు -
   → ఇంపీరియల్ విధానసభలో మరింతమందికి ప్రాతినిధ్యం ఇవ్వడంతో పాటు, వాటికి మరిన్ని అధికారాలు కల్పించాలి.
   → సివిల్ సర్వీస్ పరీక్షను లండన్‌లోనే గాక భారతదేశంలో కూడ నిర్వహించాలి.
   → పరిపాలనలో భారతీయులకు కూడ భాగస్వామ్యం కల్పించాలి.
16. బ్రిటీష్ పరిపాలన కాలంలోని ఆర్థిక ప్రభావాన్ని అధ్యయనం చేసిన నాయకులు - నౌరోజీ, ఆర్.సి.దత్, రనడే
17. మితవాదులు అనుసరించిన విధానాలు - విన్నపాలు, అర్జీలు, ఆందోళనలు
18. భారత జాతీయోద్యమంలో అతివాదుల దశ ఏది? - 1905 నుండి 1920 వరకు
19. అతివాదులు చేపట్టిన మొదటి ఉద్యమం ఏది? - స్వదేశీ ఉద్యమం
20. దేశంలో మొదటిసారిగా మహిళలు, విద్యార్థులు చురుకుగా ఏ ఉద్యమంలో పాల్గొన్నారు? - స్వదేశీ ఉద్యమం
21. బెంగాల్ ఉద్యమం లేదా వందేమాతర ఉద్యమం జరగడానికి కారణం ఏమి? - బెంగాల్ విభజన చేయడం
22. బెంగాల్ విభజన వెనుక బ్రిటీష్‌వారి ఉద్దేశ్యం ఏమిటి? - బెంగాల్‌లో పెరుగుతున్న జాతీయోద్యమాన్ని బలహీనపరుచుట
23. బెంగాల్ విభజనకు కారకుడు - కర్జన్
24. స్వదేశీ ఉద్యమ కాలంలో చేపట్టిన కార్యక్రమాలు -
   → విదేశీ ఉప్పు, వస్త్ర బహిష్కరణ చేశారు.

→ విదేశీ వస్తువులు అమ్మే దుకాణాల ముందు పికిటింగ్ నిర్వహించారు.
→ స్వదేశీ పాఠశాలలు, కళాశాలలు స్థాపించారు.
→ సమాంతర న్యాయస్థానాలను ఏర్పాటు చేశారు.
→ విదేశీ గాజులు వేసుకోవడానికి, విదేశీ వంటపాత్రలను ఉపయోగించడానికి మహిళలు నిరాకరించారు.
→ విదేశీయుల బట్టలను ఉతకడానికి బట్టలు ఉతికేవాళ్లు నిరాకరించారు.
→ విదేశీ పంచదార ఉన్న నైవేద్యాన్ని తీసుకోవడానికి పూజారులు నిరాకరించారు.

25. ఏ ఉద్యమకాలంలో భారతీయ పరిశ్రమలకు మంచి ప్రోత్సాహం లభించింది? – స్వదేశీ ఉద్యమం
26. స్వదేశీ ఉద్యమ కాలంలో బాగా అభివృద్ధిచెందిన పరిశ్రమ ఏది? – వస్త్ర పరిశ్రమ
27. స్వదేశీ ఉద్యమ కాలంలో బెంగాల్ కెమికల్ స్టోర్స్‌ను ఎవరు ప్రారంభించారు? – ప్రఫుల్ల చంద్ర రే
28. స్వదేశీ ఉద్యమ కాలంలో స్థాపించబడిన ఉక్కు కర్మాగారం ఏది? – టాటా ఉక్కు కర్మాగారం
29. టాటా ఉక్కు కర్మాగారం ఏ రాష్ట్రంలో ఉంది? – బీహార్
30. అతివాద నాయకులలో ముఖ్యులు – తిలక్, బిపిన్ చంద్రపాల్, లజ్‌పత్‌రాయ్
31. అతివాద నాయకుల ప్రధాన డిమాండ్ ఏమి? – స్వరాజ్య స్థాపన
32. "స్వరాజ్యం నా జన్మ హక్కు" అన్న అతివాద నాయకుడు – బాల గంగాధర్ తిలక్
33. మితవాదుల విధానాన్ని అతివాదులు ఏమని విమర్శించారు? – భిక్షం అడుక్కోవడం
34. బెంగాల్ విభజన ఏ రోజున చేశారు? – 1905, అక్టోబర్ 16
35. బెంగాల్ విభజన చేసినందుకు నిరసగా ప్రజలు ఏ రోజును విషాద దినంగా పాటించారు? – 1905, అక్టోబర్ 16
36. వందేమాతరం గేయాన్ని ఎవరు రచించారు? – బంకించంద్ర చటర్జీ
37. కాంగ్రెస్ నాయకులు ఏ సమావేశంలో అతివాదులు, మితవాదులుగా – 1907లో జరిగిన సూరత్ సమావేశంలో
38. తిలక్ ఎవరితో కలిసి హొంరూల్ ఉద్యమాన్ని ప్రారంభించాడు? – అనిబిసెంట్
39. ఏ ఒప్పందం ద్వారా కాంగ్రెస్‌లోని అతివాదులు, మితవాదులు ఐక్యమయ్యారు? – 1916లో జరిగిన లక్నో ఒప్పందం
40. 1902లో కృష్ణా పత్రికను ఎక్కడ స్థాపించారు? – మచిలీపట్నం
41. కృష్ణా పత్రిక స్థాపకుడు మరియు సంపాదకుడు – ముట్నూరి కృష్ణారావు
42. ఆంధ్రప్రాంతంలో స్వాతంత్రోద్యమాన్ని ప్రచారం చేసిన పత్రిక ఏది? – కృష్ణా పత్రిక
43. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం – 1914 నుండి 1919 వరకు
44. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైన సం॥ – 1914
45. మొదటి ప్రపంచ యుద్ధంలో చివరిగా ఓడిపోయిన దేశం ఏది? – జర్మనీ
46. సామ్యవాద విప్లవం ఏ దేశంలో వచ్చింది? – రష్యా

# 11 బి. జాతీయోద్యమం, మలిదశ (1919-1947)

1. గాంధీజీ దక్షిణ ఆఫ్రికా నుండి స్వదేశానికి ఏ సంవత్సరంలో తిరిగి వచ్చాడు? – 1915
2. దక్షిణాఫ్రికాలో జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన నాయకుడు – మహాత్మాగాంధీ
3. గాంధీజీ మొదటగా భారతదేశంలో చేపట్టిన ఉద్యమాలు ఏవి? – చంపారన్, ఖేడా ఉద్యమాలు
4. 1918లో గాంధీ నూలుమిల్లు కార్మికుల సమ్మెకు ఎక్కడ నాయకత్వం వహించాడు? – అహ్మదాబాద్
5. ఏ చట్టం చేయడం ద్వారా బ్రిటీష్‌వారు పోలీసులకు అపరిమిత అధికారాలను కల్పించారు? – రౌలట్ చట్టం
6. ఏ చట్టం ద్వారా బ్రిటీష్‌వారు ఎలాంటి విచారణ లేకుండా అనుమానితులను, ఉద్యమాలలో పాల్గొనేవారిని నిర్బంధించారు? – రౌలట్ చట్టం
7. రౌలట్ చట్టానికి వ్యతిరేకిస్తూ ఏ రోజున దేశ వ్యాప్తంగా ప్రదర్శనలు, హార్తాళ్లు నిర్వహించారు? – 1919, ఏప్రిల్ 6
8. ప్రభుత్వం ఒక ప్రత్యేక మత ప్రయోజనాలను కాపాడే విధానాన్ని ఏమంటారు? – మతతత్వం
9. లౌకిక దృక్పథం అంటే – మత సంబంధ వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం ఉండకూడదు. ఏ ఒక్క మతానికో ప్రాధాన్యతను ఇవ్వకుండా అన్ని మతాలను సమానంగా చూడాలి.
